విశాలాంధ్ర విజయనగరం
పేజి నెం. 8
ఆదివారం, 16, నవంబర్ 2025

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన డాక్టర్ బొత్స అనూష

**విశాలాంధ్ర-గరివిడి:** గత ఏడాది శేరిపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తౌడు, చెల్లూర వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగిన సిద్ధం సభకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆయన కుమార్తె అనూష శని వారం కార్యకర్త తౌడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తౌడు కుమారుడికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని డాక్టర్ అనూష భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసాల విశ్వేశ్వరరావు, యువ నాయకులు బెల్లనా వంశీకృష్ణ, మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు, మండల నాయకులు, శేరిపేట సర్పంచ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలి

- వచ్చే వారానికి పురోగతి కనబడాలి
- టెలి కాన్ఫెరెన్స్‌లో కలెక్టర్ ఆదేశం

**విశాలాంధ్ర-విజయనగరం:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు డైలీ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. అలాగే ప్రతి కుటుంబానికి 100 రోజుల పనులు కల్పన కూడా శత శాతం జరగాలన్నారు. శనివారం ఉపాధి పనులు పై టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పథక సంచాలకులు డ్వామా, ఏ.పి.డి లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఏ.పి.ఓ లతో మండల వారీగా కనీస వేతనాలు, పనిదినాలు, తదితర పనుల పై సమీక్షించారు.పని దినాల కల్పనలో వెనుకబడితే మండలాధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ?ప్రతి మండలంలో కనీసం 1000 మంది ఉపాధి శ్రామికులకు పని కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సరాసరి వేతనం రూ. 300/- గా నిర్దేశించినప్పటికీ, అన్ని మండలాల్లో 300 అందడం లేదని, వచ్చే వారానికి ప్రతి మండలం లో 300 పై బడి అందేలా చూడాలని తెలిపారు. వాతావరణం అనుకూలంగా ఉన్నందున, ఎక్కువ మంది శ్రామికులను పనులకు హాజరయ్యేలా చేసి సరాసరి వేతనం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ఫారం పాండ్స్, కంపోస్ట్ పిట్స్ , రింగ్ ట్రెంచెస్, ఫిష్ పాండ్స్ వంటి 4 రకాల పనులకు శ్రామికులను అవగాహన పరిచి, ఎక్కువ మందిని హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం పాండ్స్ ప్లస్ అనే కొత్త సౌలభ్యాన్ని బండ్లపై పండ్ల మొక్కల పెంపకం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చవచ్చని సూచించారు. మంజూరైన పశువుల శాలలు అన్నింటిని గ్రౌండ్ చేయాలన్నారు.

## డిసెంబరు 13 న జాతీయ లోక్ అదాలత్

### సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ

**విశాలాంధ్ర-రాజాం:** డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్నట్టు మండల న్యాయ సేవా సంఘ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. శారదాంబ తెలిపారు. రాజాం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, బ్యాంకులు, చిట్ఫండ్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్స్ పోలీసులు, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో వేర్వేరుగా ఆమె సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని చెప్పారు. సమావేశంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. నైమిష, రాజాం బార్ అసోసియేషన్ సెక్రటరీ బి. తిరుపతినాయుడు, ప్రభుత్వ న్యాయవాది పి. శ్రీనివాస్, న్యాయవాదులు వైఎస్ శ్రీనివాస్, ఆర్ సిహెచ్ జయదేవ్, తహశీల్దార్ ఎం. రాజశేఖర్, ఎస్ఐ వై. రవికిరణ్ ఆర్. గోపాలరావు, ఎక్సైజ్ ఎస్ఐ లు జి. మాన్యాలు, ఎల్. మహేశ్వరరావు, రేగిడి ఎఎస్ఐ బి. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరి పల్లెల్లో చలి..పులి

**విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) :** జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత ఎక్కువ అవుతున్న సందర్భంలో కొండలపైన ఉన్న గిరిజన గ్రామాలకు, సరైన ఇల్లులు సౌకర్యం లేనందున, చలి తీవ్రతకు, పిల్లలు పెద్దలకు రాత్రులు చలిమంట వేసుకొని ఉండాల్సిన పరిస్థితి, ఎక్కువగా ఉంది. శృంగవరపుకోట మండలం లో దారపర్తి, మూల బుద్దవర, రేగ పుణ్యగిరి, డీకే పర్తి, ఉన్న గిరిజనులు చలి తీవ్రతకు చాలా ఇబ్బంది పడుతున్నారు. గిరిజన గ్రామాల ప్రజలకు, చలి దుప్పట్లు సరఫరా చేయాలని ఆదివాసి గిరిజన సంఘంగా విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసిన కిమిడి కళా వెంకట్రావు

**విశాలాంధ్ర-చీపురుపల్లి:** విశాఖపట్నంలో జరుగుతున్న 30వ సిఐఐ సదస్సు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి.. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూ కలిసి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సీఎం చంద్రబాబు సమక్షంలో మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున కంపెనీలు ఎంఓయూలు చేసుకోనున్నాయని ఎమ్మెల్యే కళావెంకటరావు ఈ సందర్భంగా తెలిపారు.

## మండలంలో పంట కోత ప్రయోగాలు వేగవంతం

### మండల వ్యవసాయ అధికారిణి స్వాతి

**విశాలాంధ్ర-వేపాడ :** వేపాడ మండల పరిధిలో సాగుతున్న పంట కోత ప్రయోగాలను వేగవంతం చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి ఎం. స్వాతి అన్నారు. గ్రామాల్లో పంట కోత పనుల నాణ్యత, శాస్త్రీయ ప్రమాణాలను పరిశీలించే క్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఎం.స్వాతి సోంపురం, వల్లంపూడి గ్రామాలను సందర్శించి పంట కోత ప్రయోగాల పురోగతిని పరిశీలించారు.అదే విధంగా, అతవ గ్రామంలోని పంట కోత ప్రయోగాలను అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్. గోపీరాజ్, డివిజనల్ డి.వై.ఎస్.ఓ జిల్లా అధికారి ఎల్.వి. చంద్రరావు, ఏ.ఎస్.ఓ ఎం. ప్రసాదరావు సందర్శించి రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు.మండల వ్యాప్తంగా మొత్తం 92 పంట కోత ప్రయోగాలు చేపట్టాల్సి ఉండగా ఇప్పటివరకు 42 ప్రయోగాలు పూర్తి చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంట నష్టాల అంచనా, ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ల నిర్ధారణలో ఈ ప్రయోగాలు కీలకమని అధికారులు పేర్కొన్నారు.

## విశాఖలో 30వ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే పూసపాటి అదితి

**విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్:** విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం సీ ఐ ఐ తో కలిసి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 30వ భాగస్వామ్య సదస్సులో రెండవ చివరి రోజున విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సదస్సు మొదటి రోజే రూ. 11.92 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయని, ఫలితంగా సుమారు 13.32 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ముందుకు రావడం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. రెండో రోజున కూడా కీలకమైన ఒప్పందాలు కుదిరే అవకాశాలు ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అదితి, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.

## వియ్యంపేటలో మహిళ దారుణహత్య..

**విశాలాంధ్ర-కొత్తవలస:** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం, వియ్యంపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామంలో ఒంటరిగా జీవిస్తున్న దూది రాము(56)అనే మహిళను గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి ఇంట్లోకి చొరబడి ఆమె తలపై బలంగా కొట్టి హత్యచేసిన దుర్ఘటన వెలుగుచూసింది. స్థానికుల సమాచారంతో కొత్తవలస సిఐ షణ్ముఖరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... పంచాయతీ బోర్డులో 4వ వార్డు సభ్యురాలిగా ఉన్న దూది రాముకి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం కాగా, కుమారుడు జీవనోపాధి నిమిత్తం ఎస్.కోటలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రాథమిక విచారణలో భాగంగా స్థానికులు తెలిపిన కోణంలో మృతురాలి మెడలో ఉండే బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో ఆ ఆభరణాల కోసమే ఈ హత్య చేసి ఉంటారిమోనని అనుమానించినా క్లూజ్ టీమ్ ఆధారాలు సేకరించే సమయంలో ఇంట్లో లభించిన ఆధారాలతో... మరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అనుమానాలు పోలీసుల్లో వ్యక్తమౌతున్నాయి. ఈ ఉదంతానికి పాల్పడింది స్థానికులా లేక బయటవారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలి కుటుంభ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ షణ్ముఖరావు తెలిపారు.

## శ్మశానవాటిక నిర్మాణం చేయాల్సిందెవరు..?

- పట్టించుకోని హైవే కాంట్రాక్టర్..
- అభివృద్ధికి దాతల సహకారమే దిక్కా..!

**విశాలాంధ్ర-జామి:** మండల కేంద్రంలో శ్మశాన వాటికి నిర్మాణానికి విశాఖ-రాయపూర్ హైవే నిర్మాణదారుడు గతంలో ముందుకు వచ్చి శ్మశానవాటిక అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని జామి ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. తమకు ఖచ్చితమైన స్థలసేకరణ అప్పగించాలని ఆనాడు రెవెన్యూను కోరడం జరిగింది. దీంతో హైవే కు ఆనుకుని క్వారీలలో ఓగోతులను అధికారులు నిర్ధారించారు. ఇది శ్మశాన నిర్మాణానికి అనుకూలంగా లేదని గ్రామంలోని పెద్దలు, ప్రజలు వ్యతిరేకించారు. అనంతరం బండారుపెదబాబు వంటి నేతలు ఉన్న శ్మశానవాటిక స్థలాన్ని చదును చేసి వినియోగంలోకి తేవడం జరిగింది. అనంతరం హైవే కాంట్రాక్టరు శ్మశానవాటికి విషయాన్ని పూర్తిగా మరిచిపోయారు. నేతలు సైతం తూతూ మంత్రంగా శ్మశానవాటిక విషయాన్ని వెలుగులోకి తెస్తూ కొద్దిరోజుల అనంతరం వదిలేసేవారు. అంతా గమనిస్తున్న జామి ప్రజలు మాత్రం ఎవరైనా సరైననాయకుడు రాకపోతాడా.. సమస్య పరిష్కరించకపోతాడా అనే విదంగా ఎదురు చూస్తున్నారు.

### అసలు కాంట్రాక్టర్‌కు కావాల్సిన హామీలేంటి..?

హైవే నిర్మాణ సమయంలో జామి శ్మశానవాటిక పూర్తిగా భూసేకరణలో పోయినసంగతి తెలిసిందే. ఉన్న స్థలంలో కొంత స్థలాన్ని హైవే అథారిటీ వదులుకుంటే ప్రస్తుతం శ్మశానవాటికకు దాదాపె ఎకరా వరకు స్థలం లభ్యమైనట్లే. ఇది సరిపోతుందని స్థానికులు అంటున్నారు. అయితే ఇది పూర్తిస్థాయిలో పత్రాల రూపంలో జరగాలి. అలాగే శ్మశాన వాటిక అభివృద్ధి అంటూ స్థానిక టీడీపీ నేత వర్రిరమణ ముందుకు వచ్చి పనులు ప్రారంభించారు. కానీ ఏవిదంగా చేస్తారో.. నిధులు ఎక్కడినుంచి తెస్తారో తెలియజేయాలని ఎంపిటిసి ప్రతినిధి వేసలపు ఆంజినేయులు డిమాండ్ చేస్తున్నారు. తూతూ మంత్రంగా కాకుండా పూర్తి స్థాయి ప్రణాళికలు, నిధులు, ప్లానింగ్‌తో శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు హైవే కాంట్రాక్టర్ చేయాల్సిన పనులకు దాతలు అవసరమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా వుండగా శ్మశానవాటిక అభివృద్ధిపై అటు అధికారులనుంచి చలనం లేకపోవడం విచిత్రంగా ఉంది. ఇంటకీ సదరు కాంట్రాక్టర్ శ్మశానవాటిక అభివృద్ధి చేస్తారా.. అనేది ప్రజల మనసులోని అనుమానం..!

## దళిత మహిళను కులం పేరుతో దూషించిన బంటుపల్లి దివ్య ను తక్షణం అరెస్టు చేయాలి : సీపీఐ

**విశాలాంధ్ర-బొబ్బిలి:** పట్టణం ఇంది రమ్మ కాలనీలో నివాసం ఉన్నటువంటి దళిత మహిళ బిగులు లక్ష్మి పై కుల దోషణకు పాల్పడి అవమానించిన జనసేన పార్టీకి చెందినటువంటి బంటుపల్లి దివ్య అనే మహిళ కులం పేరుతో దూషించమే కాకుండా ఆమెపై సోషల్ మీడియాలో కులం పేరుతోఅనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై మూడు నెలల కిందట స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తర్వాత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు క్రింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి రెండు నెలలు గడుస్తున్న ఇంతవరకు దళిత మహిళలను కులం పేరుతో వేధించిన బంటుపల్లి దివ్య వ్యక్తి అనే వ్యక్తిని ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న సంబంధిత అధికారులను ప్రశ్నించారుఅన్నారు. శనివారం బొబ్బిలి మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో కోట అప్పన్న. మరియు బాధిత మహిళ బిగులు లక్ష్మి మాట్లాడుతూ బాధిత దళిత మహిళ ను కులం పేరుతో దూషించడమే కాకుండా సోషల్ మీడియాలో తరచూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని 13-09-2025 తేదీన బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. కులం పేరుతో దూషించిన జనసేన పార్టీ మహిళ బంటుపల్లి దివ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు అరెస్టు చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటి...?? అని ప్రశ్నించారు. ఎస్సీ. ఎస్టి అట్రాసిటీ. కేసు కింద కేసు నమోదై మూడు నెలల కావస్తున్నా అరెస్టు చేయకపోవడంలో కూటమి ప్రభుత్వ పెద్దలు హస్తం ఉందా? సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న ఆరోపించారు. దళిత మహిళ లక్ష్మి న్యాయం జరిగేంత వరకు దశలవారీగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దళిత మహిళకు అండగా ఉంటూ పోరాటం చేస్తామని. ఈ కేసు విషయంపై పలుమార్లు డీఎస్పీ భవ్య రెడ్డి కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాధిత మహిళతో తమకు జరిగిన అన్యాయాన్ని విన్నవించుకున్న ఇంతవరకు దళిత మహిళలను వేధించిన జనసేన పార్టీ బంటుపల్లి దివ్యని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం అన్యాయం. అధికారుల స్పందించి దళిత మహిళలను కులం పేరుతో వేధించిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో దశల వారి పోరాటాలతో పాటు నిరాహార దీక్షలు చేపడతామని ముందుగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. దళిత హక్కుల పోరాట సమితి. జిల్లా నాయకులు రాకోటి నాగమ్మ. ముకేష్ పాల్గొన్నారు.

## పారది తాత్కాలి క వంతెన కు 12 లక్షలు మంజూరు

**విశాలాంధ్ర-రామభద్రపురం :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కు పారాది వేగావతి నది వద్ద వున్న తాత్కాలిక వంతెన పాడవడంతో 12 లక్షల రూపాయల నిధులతో మంచి మరమ్మతులు చేపడుతున్నామని బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన అన్నారు. శనివారము మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా రహదారుల పరిస్థితి మెరుగుపరిచేందుకు అనుచరులు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ రవ్వ ఈశ్వరరావుకు హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న కాలువలు, త్రాగునీటి సదుపాయాల సమస్యలపై శాషనసభలో ప్రస్తావిస్తానని అన్నారు. ఇచ్చారు. ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతీస్తుందని అన్నారు అలాగే పారది .వంతెన శాశ్వత నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి క్రుషి చేస్తున్నామని తెలిపారు.సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందించేందుకు ప్రయత్నిస్తునే మిగులు సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించే ఆటో ప్రచార రథం ప్రారంభం డిఎం & హెచ్ఓ జీవన రణి

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమములో భాగముగా ఇంటింటి సర్వే బృందాలు ఆశ కార్యకర్త , మేల్ వాలంటీర్ల ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్ ఈ నెల 17 నుండి 30 వరకు జిల్లా అంతటా నిర్వహిస్తున్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. జీవన రాణి స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము వద్ద కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించే ఆటో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ "లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్'' లో జిల్లాలో గల అన్ని గ్రామాలలో ప్రజలందరూ తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి తనిఖీలు చేయించుకోవాలని కోరారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ , టిబి అధికారి డాక్టర్ కె.రాణి వివిధ ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు

## గ్రంధాలయాలను వినియోగించుకోవాలి

**విశాలాంధ్ర-రామభద్రపురం :** విద్యార్థిని విద్యార్థులు యువత గ్రంథాలయాలను వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక శాఖ గ్రంథాలయ నిర్వహకురాలు సత్యవాణి అన్నారు. శనివారము 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు ఆమె ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయంలో రామాయణము, ఇతిహాసాలు, పోటీ పరీక్షలు సంబంధించిన అన్ని రకాల పుస్తకములు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రోజు ఏదో ఒక సమయంలో గ్రంథాలయానికి చదువుకోవచ్చని అన్నారు.

## ముగిసిన ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** పట్టణంలో ఉన్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పలు శిబిరాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటి గ్రంథాలయ అవశ్యకత పై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పేద ప్రజలకు నిత్యాసర సరుకుల తో పాటు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , కళాశాల ప్రిన్సిపాల్ బి దామోదర రావు విచ్చేశారు. ఈ సందర్భంగా గత కొద్ది రజులుగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు బెస్ట్ వాలంటీర్ బహుమతి నుప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర...

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి జీవనరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా దీనికి సంబంధించి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక ఆరోగ్యం, హ్యాండ్ వాషింగ్ మ రుగుదొడ్ల వినియోగం పై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకువిస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉద్యోగులందరితో శుభ్రత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డా. కె. రాణి , ఆ ర్.అచ్చుతకుమారి, యన్ సూర్యనారాయణ, వి.వి.బి. సుబ్రమణ్యం డెమో చిన్న తల్లి తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో పారిశుధ్య కార్మికుల ధర్నా

**విశాలాంధ్ర-శృంగవరపుకోట:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రీన్ నెంబర్ లీడర్లు బకాయి జీతాలు చెల్లించాలని, ప్రతినెల రూ.4,000 ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు నిలిపివేయడం, భద్రతా పరికరాలు అందించకపోవడం వంటి అన్యాయాలు ఆగాలన్నారు. జీతాలు ప్రతినెల 5వ తేదీలోపు చెల్లించాలని, ప్రమాద భీమా 10 లక్షలు అమలు చేయాలని, పి.ఎఫ్/ఈ.ఎస్.ఐ. అమల్లో పెట్టాలని, మరణించిన కార్మికుడి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెలికాని ముత్యాలు, టీ. సన్నీ బాబు, దేవా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సీతం గ్రంధాలయం పుస్తక వితరణ

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం సెంట్రల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో కొండకరకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో సీతం కళాశాల గ్రంథాలయాధికారిణి డా. ఎల్. సత్యవతి మాట్లాడుతూ పుస్తకాలు మన జ్ఞానం పెంచేందుకు, మన భవిష్యత్తును తీర్చిదిద్దేదుకు ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజూ చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల గ్రంథాలయ కమిటీ సభ్యులు జి. శ్రీదేవి, యం.జయ ప్రకాష్,కళాశాల 2ఎ గర్ల్స్ యన్.సి. సి ఆఫీసర్ లెఫ్టినెంట్ యం వరలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు వివిధ పుస్తకాలు, చాక్లెట్లు పంచపెట్టారు. కార్యక్రమం నిర్వహించనందుకు కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా. డి.వి.రామమూర్తి అభినందించారు.

## కొట్యాడలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**విశాలాంధ్ర-లక్కవరపుకోట:** మండలంలోని కొట్యాడ గ్రామ పంచాయతీలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి కెవిఎస్ఎస్ కుమార్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి జి గోవిందా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోవింద మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని కొట్యాడ, నాయుడుపేట గ్రామాలలో వీధి మురికి కాలువలలోకాలువలు లో పేరుకుపోయిన పారిశుధ్య కార్మికులతో మురికి చెత్తను తొలగించినట్లు కార్యదర్శి తెలిపారు. పంచాయితీ పెద్దది అయినందువలన ఈనెల 13, 14, 15 తేదీలలో పూడికలు తీయించి పారిశుద్యం లోపించకుండా చర్యలు చేపట్టినట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు తమ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు పారిశుధ్యం గురించి అవగాహన కల్పించి తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించి ఆరోగ్య సూచనలు పాటించాలని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్న పట్టణ ఎస్ఐ రమేష్

**విశాలాంధ్ర-బొబ్బిలి :** పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్ పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో నియోజక వర్గం తెర్లాం మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ గ విధులు నిర్వర్తించి అనేకమంది అనాధ విద్యార్థులకు విద్య కోసం పుస్తకాలు ఫీజులు చెల్లించి ఆదర్శంగా నిలిచారు. అనంతరం బొబ్బిలి పట్టణం పట్టణ ఎస్సైగా విధుల్లో చేరి పలు కేసుల్లో ఉన్నది ఉన్నట్లుగా పలువురు బాధితులకు అండగా నిలుస్తూ మరోవైపు సామాజిక బాధ్యతలో భాగంగా ఇటీవల గొల్లపల్లిలో ఓ మహిళ స్పృహ తప్పి పడిపోయి రక్తం కక్కుకున్న సంఘటనపై చలించి సొంత డబ్బులతో ఆటోలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందడంతో దహన సంస్కరణ కోసం సొంత డబ్బులు ఇచ్చి అంత్యక్రియలు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించారు. ఇటీవల పట్నంలో ,మతి స్థిమితం లేక సంవత్సరాలుగా ఒంటరిగా తిరుగుతూ వచ్చిన ఒక వ్యక్తి ఇటీవల కరెంటు వైర్ ను తాకి రెండు రోజులు క్రితం ఆకస్మికంగా మరణించాడు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో మృతదేహాన్ని చూసుకునే వారు ఎవరూ లేకుండా పోయారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ రమేష్ సంఘటనా స్థలానికి అనాధ మత దేహానికి అంత్యక్రియలు గౌరవంగా నిర్వహించి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. దీనితో పట్టణ ప్రజలు పట్టణ ఎస్ఐ రమేష్ మానవత్వానికి ప్రజలు ప్రజాసంఘాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర- గజపతినగరం: గజపతినగరంలోని బాలిక లఉన్నత పాఠశాలలో ఎస్ ఎ ఎస్ ఎ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహనను ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన శనివారం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకుపరిశుభ్రతప్రాముఖ్యతను తెలియజేశారు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ పరిపాలన అధికారి పుష్పలత, డిప్యూటీ ఎంపీడీవో జి. జనార్ధన రావు, గజపతినగరం ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం:రాజాం పట్టణంలో శనివారం మున్సిపల్ అధికారులు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు మాట్లాడుతూ పరిశుభ్రత వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఇంటి, ప్రతి వీధి శుభ్రంగా ఉంటే వ్యాధులు దూరంగా ఉంటాయని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన పూర్తిగా నిషేధితమని కమిషనర్ స్పష్టం చేశారు. ఇలా చేయడం వల్ల కాలుష్యం పెరిగి, ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందని చెప్పారు. ప్రజలు ఈ నిబంధనలను పాటించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

**పౌరుల సహకారం అనివార్యం**

పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రభుత్వం లేదా మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు. రాజాం పట్టణం పరిశుభ్రతలో ఆదర్శంగా నిలవాలంటే ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది

### బొత్స కుమార్తె అనూష హామీ

విశాలాంధ్ర - చీపురుపల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని మాజీ మంత్రి రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి నియోజకవర్గంలో ఇటీవల మెడికల్ కాలేజీల ప్రైవేటుకి కరణ పైన జరిగిన ర్యాలీలో గాయపడిన బాధితులు సిరియాల పాపినాయుడిని ఆమె పరామర్శించారు. చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన పాపినాయుడు ఈనెల 12న జరిగిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఉద్యమంలో పాల్గొని కాలు ఫ్యాక్చర్ కావడం దురదృష్టకరమన్నారు. స్థానిక బాపూజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులని ఆమె పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా స్థానిక వైద్య అధికారులు సిబ్బందితో మాట్లాడి బాధితుల ఆరోగ్యం పట్ల ఆరా తీశారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువ నాయకులు బెల్లాన వంశీ కృష్ణ ,పతివాడ రాజారావు ,గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్, కంచుపల్లి అశోక్, ముజకీర్, పర్ల గ్రామ నాయకులు పాండ్రంకి రాము, పాండ్రంకి సత్యం, హాస్పిటల్ ఓనర్ కిషోర్, వెంకీ, దబ్బాడ ఆనంద్, ధన్నాన సత్యం, రాంకీ, మరియు పట్టణ ముఖ్య నాయకులు ఎంపిటిసిలు సర్పంచులు హాజరయ్యారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల అర్హత

విశాలాంధ్ర-పూసపాటిరేగ:సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వృత్తి విద్య నైపుణ్య పోటీల జిల్లా స్థాయి ఎంపికలో పూసపాటిరేగ 10వ తరగతి విద్యార్థులు వొకేషనల్ వ్యవసాయ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీని ఫలితంగా త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించారు.ప్రధాన ఉపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మీ విజేతల్ని అభినందిస్తూ, ఇలాంటి వినూత్న ప్రాజెక్టులు భవిష్యత్తు వ్యవసాయ రంగానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, కృషి, ఆలోచన విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు.శిక్షకులు కీర్తి, దామోదరరావు ఎయిర్ ఫోన పద్ధతిలో రసాయనాలు, శ్రామిక వ్యయాల తగ్గింపు వంటి ప్రయోజనాలను స్పష్టంగా చూపే నమూనా రూపొందించారు.

## భగవాన్ బీర్సా ముండ జయంతి కార్యక్రమం

విశాలాంధ్ర -గజపతినగరం:భగవాన్ బీర్సాముండ జయంతి సందర్భంగా జార?ండ్ నగరంలో గిరిజనుల కోసం చేసిన పోరాటాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి స్మరించడం అయినది. బిజెపి నాయకులు దొగ్గ దేవుడు బాబు ఇంటిదగ్గర మండల పార్టీ అధ్యక్షులు ఎం భాస్కరరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో డి. దేవుడు బాబు, బిజెపి నాయకులు, అరిసెట్టి ఏడుకొండలు జిల్లా ఉపాధ్యక్షులు, తవిటి నాయుడు ఎగ్జిక్యూటివ్ మెంబర్, నెల్లి ఆదినారాయణ మండల ఉపాధ్యక్షులు, ఎల్ఐసి గోపి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి కాలానుగుణంగా బీపీ షుగర్ వంటి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాల మంచిదని 42 వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి పేర్కొన్నారు.తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ నేతృత్వంలో పిన్నింటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమల మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత బిపి ,షుగర్ ,ఈసీజీ పరీక్షల తో కూడిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి కళావతి మాట్లాడుతూ సుమారు 200 మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని, రాబోయే రోజుల్లో విస్తృతంగా వివిధ రకాల వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు .ఎస్ రుచిత ,పి కుసుమ ,జి వినీల ,డి అంకిత ,ఎస్ ఉషారాణి ,సిహెచ్ హేమలత ,సాయి మురళి తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని సేవలు అందించారు

## రెండవసారి టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా డెక్క

విశాలాంధ్ర-వేపాడ:శృంగవరపుకోట నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా డెక్క ఈశ్వరరావుకు మరోవసారి బాధ్యతలు స్వీకరించారు.విద్యార్థి విభాగాన్ని మరింతబలోపేతంచేస్తానన్నఈశ్వరరావు,శృంగవరపుకోట నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టిన డెక్క ఈశ్వరరావుకి విద్యార్థి సంఘ శ్రేణుల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి.ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు టిడిపి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకత్వం మరోసారి ఈశ్వరరావుపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించింది. అలాగే ప్రధాన కార్యదర్శి గుమ్మడి గణేష్ మాట్లాడుతూఈశ్వరరావు నాయకత్వంలో నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ మరింత చురుకుదనం సంతరించుకుంటుంది.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా కృషి చేస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా డెక్క ఈశ్వరరావు మాట్లాడుతూఎమ్మెల్యే లలిత కుమారి ఆశీస్సుల తో పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాను. ప్రతి విద్యార్థి సమస్యకుఅండగా ఉంటాననిఅన్నారు.నియోజకవర్గంలోని టీఎన్ఎస్ఎఫ్ శ్రేణులు ఈశ్వరరావు బాధ్యతలు స్వీకరణపై అభినందనలు తెలిపారు.

## వ్యక్తిగత సమాజక పరిశుభ్రత ప్రధాన లక్ష్యం

### డి ఎల్ డి ఓ హేమ సుందర్

విశాలాంధ్ర-చీపురుపల్లి: సచివాలయన పరిధిలో వ్యక్తిగత పాటు సామాజిక పారిశుభ్రత ముఖ్యమని చీపురుపల్లి డి ఎల్ డి ఓ హేమ సుందర్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటసాలల పరిసరాలను ఆయన పరిశీలించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిపి పారిశుద్ధ్య కార్య నిర్వహణ పైన ప్రతిజ్ఞ ర్యాలీ చేశారు. ప్రత్యేకించి ఆరోగ్యం కోసం మంచి పారిశుధ్య పద్ధతులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి భోజనానికి ముందు చేతులు కడుక్కొని అంటువ్యాధులకు దూరం కావాలని ఆయన సూచించారు. గ్రామంలో బహిరంగ మల విసర్జన ద్వారా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఇంటికి టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా కృషి జరపాలని సూచించారు. గృహాల వారీగా తడి చెత్త పొడి చెత్త నిలువలను పంచాయతీ ద్వారా సేకరించాలని వాటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం మెట్టపల్లి స్కూలు ఆవరణలో ఉపాధ్యాయులు సిబ్బందితో కలిపి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరం మండలంలోని పారిశుద్ధ్య కార్మికుల సమ్మె రెండవ రోజు శనివారం కొనసాగింది. గజపతినగరం ఈవోపీఆర్డి జనార్ధన రావు కార్మికులతో చర్చలు జరిపినప్పటికీ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి మరియు కార్మికులు కనకరాజు, అప్పలరాజు, గోవిందు, ఎస్ కృష్ణ, భాస్కర్ రావు, పి కోటేశ్వరరావు, మహంకాళి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## వేపాడలో విశేషంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

### మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విశేషంగా జరిగింది.వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచే నిమిత్తం వేపాడ సచివాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూమంచి ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన నీరు త్రాగటం, ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వ లేకుండా చూసుకోవడం, వీధుల్లో చెత్త వేయకూడదు, బహిరంగ మల విసర్జన పూర్తిగా మానుకోవాలి, మొక్కలు నాటటం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని ప్రజలకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, తాహసిల్దార్ జే. రాములమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, వి.దేవి,పిఆర్ఏఈ ఆలీ,వ్యవసాయ శాఖ ఏఓ ఎం. స్వాతి, అంగన్వాడి సూపర్వైజర్లు, భాగ్యవతి, వెలుగు ఏపీఎమ్ డి. సూర్యనారాయణ, ఏపీఓ పి ఆదిలక్ష్మి, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ జి. రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, క్లాప్ మిత్రులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పీజీఆర్ఎస్ డిస్సేటిస్ఫాయిడ్ కేసెస్ పై విచారణ

విశాలాంధ్ర- తెర్లాం: జిల్లా కలెక్టర్ వారి అదేశముల మేరకు శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ & జేడీ అగ్రికల్చర్, విజయనగరం వారు తెర్లాం సచివాలయం నందు మండలం లో పీజీఆర్ ఎస్ డిస్సేటిస్ఫాయిడ్ కేసెస్ పై విచారణ చేసి దరఖాస్తు దారులతో మాట్లాటడం జరిగినది. ఇందులో భాగం గా రెవిన్యూ, ఆర్ ఎండ్ బి , ఎడ్యుకేషన్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లలో వచ్చిన పీజీఆర్ ఎస్ డిస్సేటిస్ఫాయిడ్ కేసెస్ ని విచారించడం జరిగినది. ఈ సందర్భం గా స్పెషల్ ఆఫీసర్ రామారావు రడిస్సేటిస్ఫాయిడ్ మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ కొంతమంది అధికారులు పీజీఆర్ ఎస్ దరఖాస్తులు చాలా సాధారణం గా తీసుకుంటున్నారని, ఏదైనా కారణం చేత వారి దరఖాస్తును తిరస్కరిస్తే దరఖాస్తుదారునికి స్పష్టమైన వివరణ లిఖితపూర్వకం గా తెలియపర్చడం లో విఫలం అవుతున్నారని, దీనివలన పీజీఆర్ ఎస్ పై ప్రభుత్వ ఉద్దేశం తప్పుదోవ పట్టి అసంతృప్తి పెరుగుతుందని తెలియజేసారు. కావున కలెక్టర్ వారి అదేశముల ప్రకారం ప్రతీ దరఖాస్తు పై సంబంధిత (గ్రీవెన్స్ పరిష్కార అధికారి స్వయం గా సమస్య విని, ప్రభుత్వ నిబంధనల ప్రాప్తికి వాటిని పరిష్కరించాలని, ఒకవేళ తిరస్కరిస్తే ఏ కారణం చేత తిరస్కరణ చేయవలసి వచ్చిందో స్పష్టం గా లిఖిత పూర్వక ఉత్తర్వులు దరఖాస్తుదారునికి ఇచ్చి, తర్వాతనే దరఖాస్తులు ముగించవలెనని తెలిపి యున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్పెషల్ ఆఫీసర్ రామారావు, తహసీల్దార్ హేమత్ కుమార్ , ఏ ఈ ఈ శ్రీనివాసరావు, మరియు కింద స్థాయి సిబ్బంది సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఉల్లాస్‌పై విస్తృత శిక్షణ

### -ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం వయోజన అక్షరాస్యతను లక్ష్యంగా పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం ప్రజలకు మరింత చేరువ కావాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'శిక్షణ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు విస్తృత స్థాయి శిక్షణ ఇచ్చారు.మండలంలోని 29 గ్రామ పంచాయతీల నుంచి మొత్తం 250 మంది వాలంటీర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ప్రతి వాలంటీరు 10 మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం కోసం ఉపాధి హామీ పథకం ద్వారా 100 మంది, వెలుగు సంస్థ ద్వారా 150 మంది వాలంటీర్లు శిక్షణ పొందినట్లు,తెలిపారు.అనంతరం వాలంటీర్లకు ఉల్లాస్ అక్షరాంధ్ర పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ,తహసీల్దార్ జే.రాములమ్మ, ఏపీఓ పి. ఆదిలక్ష్మి, ఏటీఎం డి. సూర్యనారాయణ తదితరులు హాజరై వాలంటీర్లకు అభినందనలు తెలియజేసి, అక్షరాస్యత ప్రాధాన్యతపై సందేశాలు అందించారు.

## వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రాజాం:రాజాం నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆగిరేడు వీరాస్వామి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రజల్లో ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంచడం, పార్టీ ఆవశ్యక విషయాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈసంతకాలసేకరణచేపట్టినట్లునిర్వాహకులతెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే రాజేష్, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాస రావు తదితరులు పాల్గొని సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు డా. బి. నరేంద్ర, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు శాసపు వేణునాయుడు, ఆర్‌టిఐ విభాగం అధ్యక్షులు వంజరావు విజయ్ కుమార్, పిట్టా జగదీశ్, అలాగే రాజాం నియోజకవర్గం మరియు జిల్లా వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, కన్వీనర్లు, సెక్రటరీలు, జనరల్ సెక్రటరీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం కార్యక్రమం జరిగింది. స్థానిక వెంకటేశ్వర థియేటర్ సౌత్ రోడ్డు వీధిలో సిమ్ డైరెక్టర్ వై.విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా అశోక, డ్రెసీనియా, జామ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ శుభకార్యాలలో మొక్కలు నాటడం ద్వారా కాలుష్య నివారణకు తోడ్పడగలమన్నారు. పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం, ఏళ్ళనాటి పర్యావరణ సూత్రాన్ని పాటిద్దాం అన్నారు. కార్యక్రమములో హృషీకేశ్, లాస్య శ్రీ, ప్రభాస్ పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన

### ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు కిల్లాడ సురేంద్ర బాబు అద్వర్యలో ఢిల్లీకి శ్రేణులు

విశాలాంధ్ర -తెర్లాం: విజయనగరం జిల్లా ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కిల్లాడ సురేంద్ర బాబు మాదిగ ఆధ్వర్యంలో వివిధ నియోజకవర్గాల నుండి ఎం ఆర్ పి ఎస్ ,ఎం ఈ ఎఫ్ ,ఎం ఎస్ పి ,ఎం ఎగ్రా ఎఫ్ నాయకులు ఢిల్లీలో జరగబోయే దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన విజయవంతానికి జిల్లా నుండి వెళ్తున్నారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద జరిగిన దాడికి ఖండిస్తూ, దాడి చేసిన వ్యక్తి మీద చట్టపరమైన చర్యలకు డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి నాయకత్వంలో ఢిల్లీ లో దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన కు అన్ని దళిత సంఘాలు కలిసి రావాలని ఆహ్వానిస్తున్నారు.జిల్లా అధికార ప్రతినిధి పొందూరు విజయ రామారావు, జాయింట్ సెక్రటరీ బోడెల రవి,జిల్లా కమిటీ సభ్యుడు మామిడి జాన్,ఎస్ కోట ఇంచార్జి మారడబుడి కిషోర్ బాబు, తెర్లాం మండల నాయకుడు కిల్లాడ దిలీప్ మాదిగ హాజరయ్యారు.

## రామలింగాపురం లో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర

విశాలాంధ్ర -చీపురుపల్లి : చీపురుపల్లి మండలం రామలింగాపురం పాఠశాలలో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు మాట్లాడుతూ ప్రతీ 3 వ శనివారం రాష్ట్రప్రభుత్వ ఆదేశారం ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది అన్నారు. ప్రత్యేకించి వ్యక్తిగత పారిశుభ్రత మీదన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతోపాటు పాఠశాల స్థాయి నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగ పాఠశాలలోఈ నిర్వహిస్తున్న వంటలకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయున గొర్లె పద్మ, గ్రామ కార్యదర్శి ఈశ్వరరావు , బీజేపీ పార్టీ మండల నాయకులు ఇప్పిలి నీలకంఠం, సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ , గ్రామ నాయకులు ఇప్పిలి రాము, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద్ర స్వర్ణంధ్ర ప్రతి జ్ఞ చేసారు..

## పుస్తక పఠనంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### లైబ్రేరియన్ ఎం ఉషారాణి

విశాలాంధ్ర- చీపురుపల్లి :పుస్తకాలను చదవడం ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని చీపురుపల్లి లైబ్రేరియన్ ఎం, ఉషారాణి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చీపురుపల్లి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిని కనబరచాలని తద్వారా వారు ఉన్నతమైన భవిష్యత్తును అందుకోగలరని ఆమె సూచించారు. చిన్న వయసు నుండి పుస్తక పఠనం నీతి కథలు నైతిక విలువలు పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవడం వలన భవిష్యత్తులో చిరస్థాయిగా మరి కొంతమందికి ఆదర్శంగా నిలుస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులతో పాటు పాఠకులు పాల్గొన్నారు.

## స్థానిక గ్రంధాలయం లో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-తెర్లాం: 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మండలం లో శనివారం స్థానిక గ్రంథాలయం లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక గ్రంథాలయం అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి ఆద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమానికి నెమలాం జెడ్.పి. హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు కే.విస్సు ఇతి హాస పురాణ గ్రంధాల విశిష్టతను తెలియజేసారు. రామాయణం , భాగవతం కథలు పుస్తకాలు ,పుస్తక ప్రదర్శన చేసి పిల్లలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.వారి తో పాటు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాల సిబ్బంది సమయపాలన పాటించాలి

### మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: వీధుల నిర్వహణలో సచివాలయ సిబ్బంది సంయపాలన పాటించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వీలుపర్తి,వేపాడ, వల్లంపూడి, సోంపురం సచివాలయాలను శనివారం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ తో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా సచివాలయాలకు సంబంధించి రికార్డులు పరిశీలన, సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్, ఇ సర్వీస్ క్యాష్ రిజిస్టర్, గ్రీవెన్స్ రిజిస్టర్, స్కూల్ విజిట్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, పరిశీలించారు.అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలి, సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# డెడికేటెడ్ కమిషన్ వేసి-బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గదుల వెంకట రావు

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగదుల వెంకట రావు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు "బీసీ జనగణన- వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు. అందులో భాగంగా హైకోర్టు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్- పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం"పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా"వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్"ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో,వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధి లో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. బీసీ కులాలకు రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలనివిజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగొర్లె సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వాళ్లే హరిబాబు, కార్యదర్శి అతవ సన్యాసిరావులి పాల్గొన్నారు.

## డెంకాడలో 'ఉల్లాస్' కార్యక్రమంపై వాలంటరీ టీచర్ల శిక్షణ ఏపిఎం శ్రీనివాసరావు

**విశాలాంధ్ర -డెంకాడ:** మండల కేంద్రంలోని డెంకాడ ఏపిఎం కార్యాలయంలో శనివారం ఏపిఎం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఉల్లాస్ వాలంటీర్ల టీచర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమం కింద అమలు జరుగుతున్న "ఉల్లాస్" నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయుటకు, డెంకాడ మండల పరిధిలోని వాలంటరీ టీచర్లకు ఈ రోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 350 మంది వాలంటరీ టీచర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం మండల అభివృద్ధి అధికారి వై.భవాని హాజరైనారు. శిక్షణ కార్యక్రమంలో వాలంటరీ టీచర్లకు నిరక్షరాస్యుల గుర్తింపు విధానం, బోధన ప్రమాణాలు, లెర్నింగ్ షీట్ల సక్రమ వినియోగం, మదింపు విధానం, మరియు తరగతుల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలు సవివరంగా వివరిస్తూ మార్గదర్శకాలు అందించబడినవి. అక్షరాంధ్ర-ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులకు అక్షరాలు, సంఖ్యలు మరియు రోజువారీ జీవితానికి అవసరమైన పఠన%-%లిఖన నైపుణ్యాలు బోధించుటకు లెర్నింగ్ షీట్లు అందించబడుతున్నాయి. లబ్ధిదారులకు 100 రోజులపాటు అంగన్‌వాడీ కేంద్రాలలో రోజువారీగా ఉల్లాస్ శిక్షణ తరగతులు నిర్వహించబడతాయి. అనంతరం పరీక్షలు నిర్వహించి అక్షరాస్యత ధృవపత్రాలు జారీ చేయబడతాయి. కార్యక్రమం సందర్భంగా ఏపీఎం శ్రీనివాసరావు వాలంటరీ టీచర్లకు వాలంటరీ టీచర్ గైడ్ మరియు సాధన పత్రాల వినియోగ విధానంపై స్పష్టమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా అధికారులు వెల్లడించిన ప్రకారం, డిపార్ట్మెంట్ నుండి రెండో విడత ఉల్లాస్ కార్యక్రమంలో 2000 మంది నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్పుచేయడం, అలాగే ఎన్ఆర్ఈజీఎస్ స్పీకర్స్ ద్వారా అదనంగా 1500 మంది నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం అందించడం లక్ష్యంగా నిర్ణయించబడింది. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ క్లస్టర్ కోఆర్డినేటర్లు, వివో ఏ ఎస్ మరియు వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

## మారికలో పాఠశాల నిర్మాణం చేపట్టాలి

- నాడు-నేడు నిధుల నుంచి డ్రా చేసిన రూ.8 లక్షలపై విచారణ చేయాలి
- సిపిఎం నాయకుడు చల్లా జగన్ డిమాండ్

**విశాలాంధ్ర-వేపాడ:** మండలంలోని కనకవలస పంచాయతీ శివారు గిరి శిఖర మారిక గ్రామంలో 27 మంది విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వస్తున్నప్పటికీ, చదివే పాఠశాల భవనం లేకపోవడం తీవ్ర అన్యాయం అని సిపిఎం నాయకుడు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మారిక గిరిజనులతో కలిసి జాకేరు సచివాలయం ముందు చల్ల జగన్ శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వంలో నాడు%-%నేడు కార్యక్రమం కింద పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, ఒక్క ఇటుక కూడా వేసే పని జరగకుండానే రూ.8 లక్షలు డ్రా చేశారని ఆయన ఆరోపించారు. అప్పటి హెచ్.ఎం, సచివా లయ వెల్ఫేర్ అసిస్టెంట్, మండల విద్యాధికారులు కుమ్మక్కై ఈ నిధులను మింగేశారని తీవ్రస్థాయి లో విమర్శించారు.పిల్లలు చెట్టుకింద పాఠాలు వినాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఆందోళన చెందిన గిరిజన తల్లిదండ్రులు శ్రమదానంతో పెంకులతో చిన్న షెడ్ నిర్మించారనీ, అది గాలి వానలకు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని జగన్ గుర్తుచేశారు.విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే ముందే అధికారులు స్పందించి మారికలో పాఠశాల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.పాఠశాల భవన నిర్మాణానికి స్థలం కొరత అనే పేరుతో ప్రభుత్వం వాయిదాలు వేయవద్దని హెచ్చరిస్తూస్థలం కావాలంటే గ్రామ సభ పెట్టాలని, సిపిఎం పార్టీగా పాఠశాల స్థలాన్ని అప్పగించే బాధ్యతను తానే తీసుకుంటానని జగన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతబోయన పెంటమ్మ, బాబురావు, అప్పలనాయుడు, వీర్రాజు, వెంకట్రావు, శ్రీను, బుజ్జి, ఆసు, దేవుడు, శోభనబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ కళాశాలలో గ్రంథాలయాలపై అవగాహనా సదస్సు

**విశాలాంధ్ర-జామి:** మండలంలోని భీమసింగిలో ఉన్న శ్రీబాలాజీ జూనియర్ కళాశాలలో శనివారం 58వ గ్రంథాలయాల వారోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాలయాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. గమ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్యబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసదస్సులో జిల్లా గ్రంథాలయ సేవాసంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మణరావులు మాట్లాడారు. గ్రంథాలయాలు దేవాలయాల వంటివని, వాటిని వినియోగించుకోవడం వలన జ్ఞానంతోపాటు నైతికత పెరుగుతుందన్నారు. ప్రతీఒక్కరు గ్రంథపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కనీసం ఒక గంట పుస్తకాలను చదవాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.సురేష్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కాపుశాంబం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల వేడుకలు

**విశాలాంధ్ర-గరివిడి :** గరివిడి మండలం కాపుశాంబం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల వార్షికోత్సవం ఈనెల 14 నుండి 21 వరకు జరుగును ఈ సందర్భంగా శుక్రవారం కాపుశాంబం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎస్. అరుద్ర , పాఠశాల హెచ్.ఎమ్. నాగావళిశ్వరి అధ్యక్షతన వహించారు.పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో వివిధ ఆటల పోటీలు, డిబేట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, స్కూల్ టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.పిల్లల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలన్న సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ



**విశాలాంధ్ర-శృంగవరపుకోట:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, శని వారం స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హైజీన్-పరిశుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పుణ్యగిరి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు హ్యాండ్ వాషింగ్ ప్రాధాన్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, టాయిలెట్ శుభ్రత వంటి అంశాలపై అవగాహన కలిపించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. కేశవరావు, ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమం ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృతమైన మార్పుకు దోహదం చేస్తోందని చెప్పారు. సాసా కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం, పర్యావరణ రక్షణ రెండింటికీ పరిశుభ్రత అత్యవసరమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కే. వాసుదేవరావు, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లక్ష్య స్కూల్ ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర-రాజాం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజాం పట్టణంలోని లక్ష్య స్కూల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఏ. రామచంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, పర్యావరణ సంరక్షణలో చిన్న వయసులోనే మంచి అలవాట్లు పెంచుకోవాలంటూ కమిషనర్ విద్యార్థులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరగ్గా, పచ్చదనం పెంపు అవసరాన్ని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో లక్ష్య పాఠశాల కరెస్పాండెంట్ గులిపల్లి వెంకటేష్, బోధన సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతులను ఆదుకుంటాం

**విశాలాంధ్ర-గుర్ల:** పాడి రైతులను ఆదుకోవడంలో విశాఖ డైరీ ముందుం టుందని పాలవలస విశాఖ డైరీ అధ్యక్షులు పెనుమజ్జి అప్పలనాయుడు అన్నారు. శనివారం పాలవలస గ్రామంలో విశాఖ డైరీ పాడి రైతులకు పాల క్యాన్లు అందజేశారు. తమ డైరీ కి పాలు పోసిన ప్రతి రైతును అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు రైతులకు లాభాలు చేకూర్చడంలో ఈ డైరీ ముందుంటుంది అన్నారు డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులనువారి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆదుకుంటున్న డైరీ ఒక విశాఖ డైరీ మాత్రమేనని ఆయన అన్నారు. నాణ్యమైన పాలను పాడి రైతులు అందజేసి సంస్థతో. పాటు రైతులు కూడా అభివృద్ధి చెందాలన్నారు ప్రతిసారి సంవత్సరం లో పాడిరైతులకు బోనస్ సంక్షేమము అందించడంలో విశాఖ డైరీ మించిన పాలకేంద్రం మరొకటిలో సాటి రాదని తెలిపారు ఈ కార్యక్రమంలో గుర్ల ఏరియా సూపర్వైజర్ ఎం పాపు నాయుడు గ్రామ పాడి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయానికి 5000 నగదు వితరణ

**విశాలాంధ్ర-బాడంగి:** బాడంగి గ్రంథాలయం లో నిర్వహించన గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాడంగి సర్పంచ్ కండి రమేష్ గ్రంథాలయం నకు 5వేలు విస్తరణగా అందజేశారని గ్రంథాలయాధికారి ఆర్ దుర్గా ప్రసాద్ తెలిపారు. చదువుకొనే విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం వంటి అంశాలను పరిశీలించిన వారు గ్రంథాలయ అభివృద్ధి కోసం 5000రూ,,లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఆర్. దుర్గా ప్రసాద్, రవి బాబు మాస్టర్ మట్లాడుతూ బాడంగి గ్రంథాలయం అభివృద్ధికి మొదటినుండి ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడమే కుండా గతం నుండి ఇప్పటి వరకు ఇలాంటి ఎన్నో సార్లు ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. బాడంగి గ్రంథాలయానికి కావలసిన ఫర్నిచర్, పోటీపరిక్షలకు సంబంధించిన పుస్తకాలు సమకూర్చుకోవడం కూడా జరిగిందని వారికి ఈ సభ ముఖంగా బాడంగి గ్రంథాలయం తరుపున ధన్యవాదాలు తెలిపారు .

## కోడూరు గ్రామంలో 'ఈ పంట' సామాజిక తనిఖీ



**విశాలాంధ్ర-గరివిడి:** గరివిడి మండలంలోని కోడూరు గ్రామంలో ఈ పంట సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి. ప్రసాదరావు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి, ఈ పంట అర్హుల జాబితాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు మాట్లాడుతూ, జాబితాలో ఉన్న రైతుల పేర్లు, సర్వే నంబర్లు, పంటల సాగు విస్తీర్ణం గురించి ఎవరైనా రైతులకు అభ్యంతరాలు ఉంటే వాటిని రాతపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ఈ పంటలో నమోదు చేసుకోవడం ద్వారా ధాన్యం కొనుగోలు, విత్తనాలు, ఎరువులు, పంట బీమా, పంట నష్టపరిహారం, వివిధ వ్యవసాయ సబ్సిడీ పథకాల ప్రయోజనాలు లభిస్తాయని రైతులకు వివరించారు కార్యక్రమంలో గ్రామ రైతులు, చీపుపల్లి సబ్ డివిజన్ సహాయక వ్యవసాయ సంచాలకుడు ఎన్. కోటేశ్వరరావు, పర్వీజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య సేకరణలో ఎటువంటి అవకతవకలు జరగకూడదు

### తాసిల్దార్ నీలకంతేశ్వర్ రెడ్డి



**విశాలాంధ్ర-గంట్యాడ:** మండల కేంద్రంలో దాన్యము సేకరణ లో భాగంగా టి ఏ, డి ఇ ఓ, లకు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ సివిల్ సప్లై నుండి వచ్చిన టెక్నికల్ పర్సన్స్ తో ఇప్పించడం జరిగింది, అదేవిధంగా మండల కేంద్రంలో రైస్ మిల్లు ఓనర్లకు ఖరీఫ్ 20 25 వ సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు నిమిత్తం సమావేశం నిర్వహించబడినది ఈ సందర్భంగా తాసిల్దార్ నీలకంతేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎటువంటి అవకతవకలు జరగకూడదని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారము ధాన్యం సేకరణ చేపట్టాలని ఎక్కువ కేజీల ధాన్యము తీసుకున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. . మండలంలో 20 రైతు సేవ కేంద్రాల్లో 16 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది, ఇందులో ఏ కేటగిరీ కింద ఆరు కేంద్రాలు బి కేటగిరీ కింద 9 కేంద్రాలు సి కేటగిరీ కింద ఒక కేంద్రం మొత్తం 16 కేంద్రాల ద్వారా సంబంధించిన ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుందని అందరికీ తెలియపరుస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీ నీలకంటేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్యాం కుమార్, సి ఎస్ డి టి సత్యనారాయణ మూర్తి , రైతు సేవ కేంద్రం సిబ్బంది, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుండి టెక్నికల్ పర్సన్స్ పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**విశాలాంధ్ర-గుర్ల:** మండలంలోని గూడెం, పాలవలస గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారిణి వై. మణి ఆధ్వర్యంలో విజయనగరం అర్బన్, రూరల్ ఫైలేరియా యూనిట్ సిబ్బంది రక్తపూతలు సేకరించారు. ఈ రెండు గ్రామాల్లోనూ గతంలో ఫైలేరియా కేసులు రావడం, గత కొన్నేళ్లుగా డియిసి సామూహిక మాత్రలు మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రతను అంచనా వేసేందుకు మరోసారి ప్రత్యేకంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డిఎంఓ మణి తెలిపారు. 20 సంవత్సరాలు వయసు దాటిన వారికి రెండు గ్రామాల్లోనూ 600 మందికి ఈ పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. గుర్ల, తెట్టంగి పిహెచ్ సి వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## దోహా సదస్సు ప్రతినిధి చిట్టిబాబుకు చిరు సత్కారం



**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** ఇటీవల ఖతార్ రాజధాని దోహా లో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన అంతర్జాతీయ సామాజిక అభివృద్ధి సదస్సులో పాల్గొని బీదరికం, వివక్షత, ఆకలి చావులు వంటి అంశాలపై ఆ సదస్సులో తన ప్రజెంటేషన్ ను అందించిన సామాజిక వేత్త, దళిత బహుజన శ్రామిక యూనియన్ ప్రతినిధి, బాలల హక్కుల పరిరక్షకుడు పెంకి చిట్టిబాబు దంపతులను సంఘ సేవకులు, మానవతావాది, ఏటికే వెలుగు వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు, ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ధర్మకర్త డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ప్రజల అభ్యున్నతి కోసం పరిశ్రమిస్తూ అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో నవ సమాజం కోసం తన వంతు సామాజిక స్పృహతో కృషి చేస్తున్న చిట్టిబాబు లాంటి సామాజిక వేత్తలను సత్కరించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తిని కలిగిస్తుందని ఖలీల్ బాబు వ్యాఖ్యానించారు. చిట్టిబాబు ఎన్నో ప్రజా సమస్యలపైన సామాజిక శాస్త్రీయత ద్వారా అధ్యాయనం చేస్తున్నారని కొనియాడారు. తన అధ్యాయనా నివేదికలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో నివేదిస్తూ, ప్రభుత్వాల పాలనా విధానాల్లో తీసుకునే నిర్ణయా లపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాన్ని చూపిస్తున్న చిట్టిబాబు కృషి అభినందనీయమని ఖలీల్ ప్రశంసించారు. దర్బార్ కి విచ్చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిశెట్టి సురేష్, సిబలు నరసింహ మూర్తి , వెంకట రమణ, ఎస్సై సత్యనారాయణ తో పాటు, సోషల్ సర్వీస్ యూత్ అంబాసిడర్ ఎం డీ అహమ్మద్ బాబు, చేయూత ఫౌండేషన్ ఫౌండర్ ఎం రాము, జర్నలిస్ట్ జైరాజ్, బాబా సేవకులు రంగారావు బాబాయ్, చౌదరీ బాబాయ్, వీరభద్ర రావు , నయీం బాయ్, ఇక్బాల్ , జజ్జూరు ఖాదర్ , స్వామి, కృష్ణ , చిట్టిబాబు సహచర మిత్రులు జాన్ కెనడీ , సూర్య చంద్ర , చిన్నారావు , ఎంపీ రాజు ఎపాల్గొన్నారు.

## జిందాల్ కంపెనీ భూముల్లో ఉంది అన్న మాట పచ్చి అబద్ధం

- నిరూపిస్తే కేసు వాపసు తీసుకుంటాం : ఎమ్మెల్సీ రఘురాజు
- కోర్టులను ప్రభుత్వాలను తప్పుదోవ పట్టిస్తున్న జిందాల్
- తక్షణమే సీబీఐ విచారణ జరిపించి, జిందాల్ వ్యవహారం పై నిజ నిర్ధారణ చేయాలి

**విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) :** బొడ్డవర లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ జిందాల్ రైతుల కి చేసిన మోసాల గురించి, అధికారులు, లేని కంపెనీ గురించి ఉన్నట్లు మాట్లాడటం పై ఘాటు గా స్పందించారు. 18 సంవత్సరాల క్రితం కంపెనీ కడతాం,ఉద్యోగాలు ఇస్తాం ,షేర్ లు ఇస్తాం అని %=ఒ=% ప్యాకేజీ ప్రకటించి రైతులను మభ్య పెట్టి, మోసం చేసి భూములు లాక్కొన్నారు అని %=ఒ=% ప్యాకేజి అమలు చేయాల్సిన భాద్యత ప్రభుత్వం మీద ఉన్నా సరే అమలు చేయలేదు అన్నారు. గ్రామసభ లు పెట్టకుండా, తప్పు దారిలో తీర్మానాలు తీసుకుని, తీర్మానాల లో ఉన్న అంశాలు ఏవి నెరవేర్చకుండా, మొత్తం వ్యవస్థ నే జిందాల్ కంపెనీ మోసం చేసింది అని ఆరోపించారు. ప్రభుత్వం అయితే అవ్వనివ్వండి, ప్రజా ప్రతినిధులు అయితే అవ్వనివ్వండి రైతుల పక్షాన నిలవకుండా కార్పోరేట్ కంపెనీల కి ఎందుకు కొమ్ము కాస్తున్నాయో అర్థం కావడం లేదు జిందాల్ చేసిన మోసాల పై రైతులు న్యాయస్థానాలను ఆశ్రయించారు, న్యాయస్థానం లో రైతుల ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వలేక, కంపెనీ వాయిదా ల మీద వాయిదాలు తీసుకుంటుంది అని అన్నారు. జిందాల్ చేసిన మోసాలు న్యాయస్థానాల్లో తేటతెల్లమవుతుంది అని %=ఒ=% ప్యాకేజి లో ఎకరానికి రెండు లక్షల ఐదు వందల తప్ప, షేర్ లు గాని,ఉద్యోగాలు గాని ఇతర హామీ లు నెరవేర్చడకుండా రైతుల ను ఘోరంగా మోసం చేసారు అని తెలిపారు .భూమి కోల్పోయినా ఇల్లు కోల్పోయినా ఉద్యోగాలు ఇస్తాం అని అన్నారు, ఉద్యోగం వచ్చే వరకూ కనీస వేతనాలు ఇస్తాం అని చెప్పి,ఈ రోజుకి కూడా ఇల్లు పోయిన వారికి కనీస వేతనాలు ఇవ్వలేదు తెలిపారు. 18 సంవత్సరాల క్రితం భూములు తీసుకుని మోసం చేసి నేడు 45,000 ఉద్యోగాలు ఇస్తాం, కోట్లు పెట్టుబడులు పెడతాం అన్న మాటలు హాస్యాస్పదం, రైతుల తో పాటు తాను కూడా ఢిల్లీ వరకూ వెళ్లి ఫిర్యాదులు చేసాం. అయితే రెవిన్యూ డివిజనల్ అధికారి కంపెనీ వారు భూముల్లో ఉన్నారు అనడం చాలా దురదృష్టం అని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల కి పని చేయకుండా కంపెనీ కి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ క్షేత్ర స్థాయి కి వచ్చి ఈ 18 సంవత్సరాల కాలం లో ఏ నాడు అయినా కంపెనీ భూముల్లో కి వచ్చిందా, ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేసిందా అని ప్రశ్నించారు. గత 18 సంవత్సరాల కాలం లో కంపెనీ వారు భూముల్లో ఉన్నారు అని నిరూపిస్తే కేసు వాపసు తీసుకుంటాం అని సవాలు విసిరారు.అక్కడ చిన్న కాంపౌండ్ వాల్ తప్ప ఏమి లేదని , భూములు నాటి నుండి రైతులే సాగు చేసుకుంటున్నారని అన్నారు. అక్కడ శిధిలావస్థలో కిటికీ లు తలుపులు లేని ఒక బిల్డింగ్ తప్ప ఏమి లేవు అని అన్నారు. జిందాల్ కంపెనీ వారు కోర్టులో 200 కోట్లు ఇక్కడ పెట్టుబడులు పెట్టాము అబద్ధాలు చెప్పడం దారుణం అని, ఇక్కడ రిఫైనరీ లు ఎక్కడ ఉన్నాయి, ఏవైనా అనుమతులు, టాక్స్ లు కట్టినట్లు రసీదులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అక్కడ ఆఫీస్ లేదు, కరంట్ లేదు, సిబ్బంది లేరు ఇక్కడ డబ్బులు పెట్టుబడి పెట్టాము అని అబద్ధాలు ఎలా చెప్తారు అని మండిపడ్డారు. కోర్టులను, ప్రభుత్వాలను కంపెనీ తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు.26 కోట్లుకు భూములు కొనుగోలు చేసుకుని 120 కోట్లు ఖర్చుచేసారు అని అబద్ధాలు చెప్తున్నారని విమర్శించారు. 2012 లో వార్తా పత్రిక కధనాల ప్రకారం రైతులు అప్పటి నుండే భూముల్లో ఉన్నట్లు తెలుస్తుంది అని అన్నారు.2023 లో కూడా కంపెనీ పొలాల్లో అన్యాయయు గా ప్రవేశిస్తే ప్రతిఘటించడం జరిగింది అన్నారు.2025 జూన్ వరకు రైతుల ఆదీనం లోనే పొలాలు ఉన్నాయి అని తెలిపారు. 2025 జూన్ లో కంపెనీ పొలాల్లో కి రావడాన్ని రైతులు ప్రతిఘటిస్తే, రైతుల పై కేసులు పెట్టారని అన్నారు. రైతుల దున్నుకుంటున్న భూముల్లో నేడు కంపెనీ పెడతాం, శంఖుస్థాపనలు చేస్తాం వంటి ప్రకటనలను దుయ్యబట్టారు. 18 సంవత్సరాల పాటు రాకుండా నేడు వచ్చి చిన్న కంటెయినర్ ఏర్పాటు చేయడం తో కంపెనీ యొక్క స్థితి తేటతెల్లం చేసారు. ఈ ప్రాంతం లో ఉన్న ప్రజలను క్షేత్ర స్థాయి లో విచారణ చేసి ,కంపెనీ వాడు ఉన్నాడా, రైతులు ఉన్నారా అన్న విషయాన్ని నిజ నిర్ధారణ చేయాలి అన్నారు.కంపెనీ లేదని ఈ ప్రాంతం లో ఎవరిని అడిగినా చెప్తారు అని అన్నారు.కంపెనీ వస్తుంది అనే భూములు ఇచ్చారు అని, భూములు తీసుకుని మోసం చేసిన కంపెనీ పై 154 రోజులు నిరసన తెలియజేస్తున్న రైతుల గోడు వినకుండా కంపెనీ కి వత్తాసు పలుకుతున్న స్థానిక %మీరా% గారి తీరును ఎండగట్టారు. 18 సంవత్సరాల గా కంపెని జాడ లేదు అంటూ, హూద్ హూద్ కోవిడ్ వంటి విపత్తు లు వచ్చినప్పుడు ఏ నాడు అయినా కంపెనీ స్పందించిందా అని ప్రశించారు. న్యాయంగా రైతుల కి ఇవ్వాల్సిన %=ఒ=% ప్యాకేజి ఇవ్వలేదని, షేర్ లు ఇవ్వాల్సిన భాద్యత కలెక్టర్ గారిది అని అన్నారు.నేడు భూముల ధరలు పెరగడం తో కంపెనీలో వాటా దారులు అయిన రైతుల ను పక్కన పెట్టి కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.కంపెనీ ఇక్కడ భూముల్లో ఉంది అనడం అవాస్తవం అని , రైతులు ఆధీనం లో నే ఉన్నాయి అంటూ, ప్రజా ప్రతినిధులు రైతుల మనోభావాలకి వ్యతిరేకంగా మాట్లాడటం చాలా భాధాకరం అని రైతులకి న్యాయం చేసి తీరుతామని అన్నారు.

## వరకట్న నిషేధ చట్టం జిల్లాలో పక్కాగా అమలవ్వాలి

### జిల్లాలో 71 వరకట్న వేధింపు కేసులకు రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లింపు - జిల్లా రెవెన్యు అధికారి శ్రీనివాసమూర్తి



**విశాలాంధ్ర-విజయనగరం:** జిల్లాలో వరకట్న నిషేధ చట్టం-1961 మరియు గృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 చట్టం పక్కాగా అమలు జరగాలని జిల్లా రెవెన్యు అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా రెవెన్యు అదికారి చాంబరులో వరకట్న నిషేధ చట్టం-1961 జిల్లా అడ్వయిజరీ బోర్డు కమిటీ మెంబర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడం నేరమని, వరకట్న నిషేధ చట్టంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టంపై కలక్టరు కార్యాలయం, ఆర్.డి.ఓ., ఎం.ఆర్.ఓ. కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలలో బోర్డులను పెట్టి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. జిల్లా సమఖ్యా, మోప్మా, స్థానిక ఎస్.హెచ్.ఓ.లతో సమావేశంలు నిర్వహించి వరకట్న నిషేద చట్టం పై అవగాహన కల్పించి విస్తృత ప్రచారం అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని వరకట్న నిషేధ చట్టంపై నమోదైన కేసుల వివరాలను పోలీసు అధికారులు, గృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 అధికారులను సభ్యులను ఆరా తీసి వారితో చర్చించారు. జిల్లాలో గల గృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం %-% 2005 ద్వారా ఇప్పటివరకు 1051 కేసులలో 880 కేసులను పరిష్కరించగా 171 కేసులు వివిధ కోర్టులలో విచారణ కొరకు పెండింగులో వున్నాయన్నారు. అదేవిధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.28, తేది.13.06.2011 ద్వారా 2015 నుండి ఇప్పటివరకు 71 వరకట్న వేధింపు కేసులకుగాను రూ.20 లక్షలు నష్టపరిహరంగా చెల్లించడం జరిగిందన్నారు. ఐ.సి.డి.ఎస్. పి.డి. మరియు జిల్లా గృహహింస మహిళ రక్షణాధికారి టి.విమలరాణి మాట్లాడుతు వరకట్న కేసులపై గ్రామాలలో పెద్ద ఎత్తున కౌన్సిలింగులు నిర్వహిస్తున్నామని, క్రైమ్ రేటు తగ్గిందని డి.ఆర్.ఓ. వారికి వివరించారు. పోలీసు అధికారులు, జిల్లా గృహహింస కార్యాలయం అధికారులు, సిబ్బంది, సోషల్ వర్కర్సు సమన్వయంతో జిల్లాలో వరకట్న నిషేధ చట్టంపై కౌన్సిలింగులు నిర్వహించి కేసులు త్వరితగతిన పెండింగు కేసులు పరిష్కారానికి చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం-1961 ప్రకారం కట్నం తీసుకున్నారని కోర్టు నిర్ధారిస్తే ఐ.పి.సి. సెక్షను 4 ప్రకారం 6 నెలలు నుండి 5 సంవత్సరాలు జైలు శిక్ష లేదా పదిహేను వేలరూపాయల జరిమానా, అదేవిధంగా కట్నం కావాలని డిమాండ్ చేస్తే ఆరు నెలలు లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా పదివేలురూపాయలు జరిమానా లేదా ఏమైనా ప్రత్యేక కారణాలుంటే ఆరు నెలల కంటే తక్కువ జైలు శిక్ష విధించ వచ్చన్నారు. భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం సెక్షన్ 80 ప్రకారం కట్నం తీసుకురమ్మని భర్త కాని అతని తరపు బంధువులు ఎవరైన హింసకు గురిచేస్తే 7 సంవత్సరాలు జైలు శిక్ష విధించవచ్చన్నారు. సమావేశంలో జిల్లా గృహహింస రక్షణాధికారి మరియు ఐ.సి.డి.ఎస్. పి.డి. టి.విమలరాణి, పోలీస్ అదికారి టి.శ్రీనివాసరావు, జిల్లా గృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 లీగల్ కౌన్సిలర్లు జి.మాధవి, జె.రజని,నేచర్ వాలంటరీ అర్గనైజెషను ఎన్.జి.ఓ. తరపున జి.దుర్గ, సి.ఇ.ఓ. దీక్షా మహిళ వెల్ఫేర్ సొసైటి ఎన్.జి.ఓ. ఎల్.సాహితి, చైతన్య భారతి ఎన్.జి.ఓ తరపున ఎం.రవికుమార్, ఎ.ఎ.ఎం.ఎం. జామి ఎన్.జి.ఓ. తరపున పి.సత్యప్రసాద్, వివిధ ఎన్.జి.ఓలు, సోషల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం

పేజి : 4

ఆదివారం, 16, నవంబర్ 2025

## సీనియర్ సిటిజన్స్ కు న్యాయ సహాయం

**విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలమేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎం.బాబిత శనివారం విజయనగరంలోని ఫూల్ బాగ్ ప్రేమ సమాజం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి అండగా న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సేవలు అందిస్తుందని సీనియర్ సిటిజన్స్ఏ ఒక్కరికి న్యాయసహాయం కావలసి వచ్చిన న్యాయ సేవ అధికార ను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మెయింటెనెన్స్,వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ను సీనియర్ సిటిజన్స్ అందరికీ వివరించారు. తల్లిదండ్రులను పిల్లలు సరిగా చూసుకోకపోతే మెయింటెనెన్స్ కేసు కూడా పిల్లలపై వేసుకునే వసులు బాటు చట్టంలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి బి.హెచ్.వి. లక్ష్మి కుమారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గేదెల సత్యం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కొండపల్లి.సూర్యప్రకాష్ ప్రేమ సమాజం సెక్రటరీ రెడ్డి. ఆదినారాయణ, జాయింట్ సెక్రెటరీ బసవమూర్తి,వైస్ ప్రెసిడెంట్ రఘు రామారావు, న్యాయవాది తాడిరాజు పెద్ద సంఖ్యలో వృద్ధులు పాల్గొన్నారు.

## పెనుబాకలో హౌస్ ట్యాక్స్ సేకరణ పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో

**విశాలాంధ్ర-రాజాం:** రాజాం మండల పరిధిలోని పెనుబాక గ్రామంలో శనివారం హౌస్ ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియను డిప్యూటీ ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాస రావు స్వయంగా పరిశీలించారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు స్థానిక సంస్థలు చేపడుతున్న డిజిటల్ వ్యవస్థలను ఆయన పరిశీలించి మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఫోన్ పే మరియు ఇతర ఆన్‌లైన్ మార్గాల ద్వారా పన్నులు చెల్లించే విధానాన్ని డిప్యూటీ ఎంపీడీవోకు వివరించారు. గ్రామస్థులు కూడా ఈ సౌకర్యాన్ని ఉపయోగించి సులభంగా హౌస్ ట్యాక్స్ చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు.డిజిటల్ పద్ధతులు అమల్లోకి రావడంతో ప్రజలకు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయం డబ్బు ఆదా అవుతున్నాయని డిప్యూటీ ఎంపీడీవో పేర్కొన్నారు. అవసరమైన చోట్ల టెక్నికల్ సపోర్ట్ కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన

**విశాలాంధ్ర-బొబ్బిలి:** పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్, పాకి వీధి లో విద్యార్థులకు చేతులు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పాల్గొని విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత తో పాటు చేతులను శుభ్రత పాటించాలని అప్పుడే సంపూర్ణ ఆర్గన లభిస్తుందని అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నాడు ఒక్కో థీమ్ పై అవగాహన కలిగినట్లు ఈ నెల హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మరియు ప్రజలు కూడా చేతులు శాస్త్రీయంగా ఏడు విధాలుగా పరిశుభ్రంగా కడుక్కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, దీన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. కిరణ్ కుమార్ , టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగన్మోహనరావు , రెవెన్యూ ఆఫీసర్ నాగరాజు, శానిటరీ ఇన్స్పెక్టర సిహెచ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయ అధికారిణి స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-బొబ్బిలి :** పట్టణం జండా మహల్ జంక్షన్ శాఖ గ్రంథాలయ అధికారిని స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో శనివారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సందర్భముగా.. పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారి స్వర్ణ కుమారి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని పిలుపునిచ్చారు.

## ప్రతివారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సమాజ పరిశుభ్రత కృషి చేయాలి

### స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంద కార్యక్రమంలో వంగర ఎంపీడీఓ టీ రాజారావు పిలుపు

**విశాలాంధ్ర-వంగర :** పతివారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిశుభ్రతకు కృషి చేయాలని వంగర ఎంపీడీఓ తులా .రాజారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర ..స్వచ్ఛంద" కార్యక్రమంలో భాగంగా శనివారం వంగర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "వ్యక్తిగత పరిశుభ్రత.. సమాజ పరిశుభ్రత అనే అంశంపై స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. "స్వచ్ఛత తో జీవనం.. సేవతో సమాజం", "పరిశుభ్రత పాటిద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం " వాయు కాలుష్యాన్ని అరికడదాం.. ప్రకృతిని కాపాడుదాం", చెట్లను పెంచుదాం.. వాయ కాలుష్యాన్ని నివారిద్దాం, స్వచ్ఛమైన గాలి.. ఆరోగ్యకరమైన జీవనం.. వంటి నినాదాలు తో విద్యార్థులు ప్లకార్డులు పట్టి నినాదాలు చేశారు. అలాగే స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి మానవ హారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పై గృహాల్లో, పరిసరాల్లో పాటించాలన్నారు. నిత్యము పరిసరాలు పరిశుభ్రత పాటించి సమాజాభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ కే రామారావు మాట్లాడుతూ నీటి ,వాయు, కాలుష్యాన్ని నివారించదానికి పరిశుభ్రతతో పాటు మొక్కలను పెంచాలన్నారు. గ్రామాల్లో బయట మల, మూత్ర విసర్జన లేకుండా గృహాల్లో మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిశుభ్రతకు నడుంబిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోగ్య సిబ్బంది విద్యార్థులతో చేతులు కడిగించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం వంగర హై స్కూల్ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం వంటశాలను పరిశీలించారు. అలాగే పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి.1 పి వెంకట్రావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ. డి. నారాయణరావు, మండల వ్యవసాయ అధికారి టి కన్నబాబు, రూరల్ వాటర్ సప్లై జేఈ. చిన్నయ్య, మండల అధికారులు,వంగర హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పై పిల్లలే పెద్దలకు అవగాహన కలిగించాలి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంద్రా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** పరిశుభ్రత పై విద్యార్థులే వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంద్రా లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత-సామాజిక పరిశుభ్రత పై శనివారం బాబామెట్టలో బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా సమాజమంతా పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వలన దోమ లు, ఈగలు పెరిగి వ్యాధులు కలిగిస్తాయని, తడి, పొడి చెత్తలను వేరు చేసి డస్ట్ బిన్స్ లో వేయాలని తెలిపారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈ విషయంలో సామూహికంగా కృషి చేయాలన్నారు. వీధులు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వాతావరణం, గాలి కూడా పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు.పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, టాయిలెట్ కి వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, తినే ఆహారం కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు, ఎం.ఈ.ఓ సత్యవతి, మున్సిపల్ అదనపు కమీషనర్, హెల్త్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరంతరం పేదవాడికి న్యాయం జరగాలని కాంక్షించే న్యాయవాది ఉప్పలపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**విశాలాంధ్ర-దత్తిరాజేరు:** నిరంతరం పేదవాడికి న్యాయం జరగాలని సంకల్పంతో ముందుకు సాగుతున్న న్యాయవాది ఉప్పలపాటి రమేష్, ఆయనకు న్యాయవేదిక ఒక వృత్తి కాదు, ఒక బాధ్యత, ఒక ధర్మం ,ఒక సేవ, ఎప్పుడైనా పేదవాడికి ధర్మంగా న్యాయంగా పనిచేయాలని అంకితభావంతో ముందుకు సాగుతూ కోర్టు గుమ్మం తడితే ముందుగా స్పందించే హృదయం ఆయనది. పేదల కోసం వాదించడంలో ఇబ్బందులు ఉన్న ఆర్థిక లాభం లేకపోయినా న్యాయం గెలవాలని దృఢ సంకల్పంతో నాయి వ్యాధి వృత్తులకు వచ్చిన రమేష్ బాబు సేవలు అభినంద నీయం. ఆధ్యాత్మిక విషయాల్లో కూడా ఆయనకు ఆయనే సాటి. అధికారులైన, ధనవంతులైన, గుంపులైన, ఎవరు ఎదురుగా నిలిచినా పేదవాడికి అండగా నిలవడమే ఆయనకు తెలిసిన న్యాయం.. పేదవాళ్ల హక్కుల కోసం సర్వము వడ్డీ ముందుకు సాగుతున్న ఆయన సేవలకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. అలాగే 65వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఆయనకు ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సేవలు మరింత మందికి ఉపయోగపడేలా , ఆయన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శంగా, చిరునవ్వుతో ముందుకు సాగాలని పలువురు కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

## బిజెపి కార్యాలయంలో బిర్సా ముండా జయంతి

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ మాట్లాడుతూభారత స్వాతంత్ర్య సమరంలో అగ్రగణ్య ఆదివాసీ నాయకుడు, ప్రజా వీరుడు ధరిత్రి పుత్రుడు బిర్సా ముండా అని అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ ఆయన స్ఫూర్తిని స్మరించుకుంటుందన్నారు. భారత గిరిజన సమాజ హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా, తన అచంచల ధైర్యం, సాహసంతో బ్రిటిష్ పాలనకు ఎదురు నిలిచిన మహోన్నత స్వాతంత్ర్య యోధుల్లో ఒకరిన్నారు1899%-%1900 మధ్య జరిగినఉల్గులాన్ఉద్యమానికి నాయకత్వం వహించిన బిర్సా ముండా, గిరిజనుల భూమి, జీవనాధికారాలను రక్షించడానికి చేసిన పోరాటంతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

..

## సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-బొబ్బిలి :** స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం మండలం పట్టణ పరిధిలో పలు అంగనవాడి కేంద్రాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి అంగన్వాడి కేంద్రాలు కార్యకర్తలు ఆయాలు చిన్నారులు తల్లిదండ్రులతో పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. మండల పరిధిలో కోమటి పల్లి,వక్కి ,పెంట, పిరిడి. దిబ్బగుడ్డివలస చింతాడ కారాడ, అలజంగి ,కొండదేవుపల్లి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన కల్పించారు. సీడీపీఓ విజయలక్ష్మి గున్నతోటవలస స్కూల్ పిల్లలు. సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్ వైజర్స్. ప్రభావతి. రాజు. శుభలక్ష్మి. రామకుమారి తదితరులు పాల్గొన్నారు.

..